# ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ: గవర్నర్

**దశ, హైదరాబాద్:** తెలంగాణలో 77వ గణతంత్ర దినోత్సవం అట్టహాసంగా జరిగింది. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మార్చ్‌ఫాస్ట్, శకటాల ప్రదర్శన, కళారూపాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రసంగించిన గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదు... మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం, వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే గురుతర బాధ్యతను గుర్తు చేసే పవిత్ర దినంగా గవర్నర్ అభివర్ణించారు. ఇది భారత ఆత్మను ప్రతిబింబించే జాతీయ పండుగని కొనియాడారు. "మన రాజ్యాంగ నిర్మాణానికి ప్రజాస్వామ్యమే పునాది. ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజల ద్వారా పాలనను అందించడానికి ఇది మార్గ నిర్దేశం చేస్తుంది. ఈ పవిత్ర దినాన... న్యాయం, సమానత్వం, సోదరభావం వంటి విలువలను మరింత పరిరక్షించడానికి పునరంకితమవుతూ ముందుకు సాగాలి. ఇవే ఒక బలమైన దేశానికి మూల స్థంభాలు." అని పిలుపునిచ్చారు. తర్వాత తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తన ప్రసంగంలో ప్రస్తావించారు గవర్నర్. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెండేళ్ల క్రితం ఏర్పడిన ప్రజా ప్రభుత్వం... గణనీయమైన విజయాలను సాధించి ప్రజల విశ్వాసాన్ని, ప్రశంసలను సంపాదించింది. రెండు సంవత్సరాల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ విజన్-2047' అనే దార్శనిక పత్రాన్ని ఆవిష్కరించింది. దీని ద్వారా ప్రభుత్వం సమగ్ర, సమానమైన, సుస్థిర అభివృద్ధికి రోడ్‌మ్యాప్‌ను ప్రకటించింది." అని వెల్లడించారు."శాసన సభ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ పాల్గొన్నారు. అనంతరం శాసన మండలి ప్రాణంలో కూడా ఛైర్మన్ గుత్తా జాతీయ జెండాను ఎగరేశారు. ఈ వేడుకలో ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.



77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే.. ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో "బంటి యూత్ ఫోర్స్" ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) జాతీయ జెండాను ఆవిష్కరించారు.- (దశ, ఇబ్రహీం పట్నం )






అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చెక్క బాల నర్సింహా ఆధ్వర్యంలో తుర్కయంజాల్ డివిజన్ ఎస్సీ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు. పాల్గొన్న నాయకులు కొత్తకుర్మ శ్రీశైలం, ఫైసల్ అలీ, అర్జున్, వంశీ, కొమ్మని దర్శన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.
(దశ, తుర్కయంజాల్ )




రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మనిపాటి శోభ కుమార్, ఉపసర్పంచ్ నుకం రాజు, వార్డ్ సభ్యులు పంది శేఖర్, కొండిగారి శ్రావణ్, జగన్నాథం, మమత వినోద్, మాధవి మోహన్ రెడ్డి, పునం రాము, జంగయ్య, భాను ప్రసాద్, మాద్గుల బాలమణి కృష్ణ గౌడ్, మొర్రి పద్మ ఐలయ్య, ఇమ్రాన్, లాలగారి మనమ్మ, సాతిరి సత్యం తదితరులున్నారు. (దశ, మంచాల )

## మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

**మొదటి పేజీ తరువాయి**

కాంగ్రెస్ పార్టీ వాళ్లు హామీలు ఇచ్చి మోసం చేస్తారు అని. రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాలలో ఏ ఒక్క వర్గాన్ని వదిలిపెట్టకుండా అందరినీ మోసం చేశాడు. వృద్ధుల నుంచి మొదలుకొని ఆడబిడ్డల వరకు, విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా అందరినీ రేవంత్ రెడ్డి మోసం చేస్తూనే ఉన్నాడు. కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న అన్ని వర్గాలు ఈరోజు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. శాసనసభ స్పీకర్ ధృతరాష్ట్రుని లెక్క మారాడు. కళ్ళకు గంతలు కట్టుకొని నిజాలు చూడలేకపోతున్నాడు. చేవెళ్ల యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటే స్పీకర్ మాత్రం గుర్తించడం లేదు. యాదయ్య ఇంకా భారత రాష్ట్ర సమితిలోనే ఉన్నాడు అని చెబుతున్నాడు. కాలె యాదయ్య గెలిపించిన పార్టీని వదిలిపెట్టి పదవుల కోసం, పైసల కోసం కాంగ్రెస్ పార్టీలోకి పోయాడు. యాదయ్య రు ఏ పార్టీలో ఉన్నాను అంటే కాంగ్రెస్లో ఉన్నానని చెబుతున్నారు. కానీ స్పీకరే ఒప్పుకోవడం లేదు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే తమ పార్టీలో చేరిన కాలె యాదయ్య పైన చర్యలు తీసుకొని ఎన్నికలకు పోవాలి. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో అందరినీ మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మళ్ళీ అదే మోసం కొనసాగుతుంది. కేసీఆర్ వస్తేనే ఈ రాష్ట్రం బాగుపడుతుంది, రాష్ట్ర ప్రజలకి న్యాయం జరుగుతుంది. అందరూ కలిసి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించాలని కేటీఆర్ పిలునిచ్చారు



తట్టిఅన్నారం లో రాఘవేంద్ర నగర్ కాలనీలో ని కమ్యూనిటీ హాల్ ఆవరణలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, స్కై స్పెషల్ స్కూల్ (లైట్ org.) కలసి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ,సమావేశం నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి పతాక ఆవిష్కరణ చేసారు. స్కై స్కూల్ పిల్లలూ సిబ్బంది వందనం చేస్తూ జాతీయ గీతాలాపన చేసారు. స్కై స్పెషల్ స్కూల్(లైట్ సంస్థ) అధ్యక్షురాలు శ్రీమతి శ్యామలదేవి మాట్లాడుతూ ఈ ప్రత్యేక అవసరాలున్న పిల్లల స్కూల్ ని తమదిగా భావించి సపోర్ట్ ఇవ్వాలని కోరుతూ ధన్యవాదములు తెలియచేసారు.
(పెద్ద అంబర్ పేట ).




సన్‌రేస్ హై స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు, క్రీడా పోటీల బహుమతుల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండర్ & కరస్పాండెంట్ గిరిధర్ అధ్యక్షత వహించారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్, బోధనా, బోధనేతర సిబ్బంది, తల్లిదండ్రులు మరియు పూర్వ విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ సమగ్ర విద్య అందిస్తున్నామని కరస్పాండెంట్ తెలిపారు. (పెద్ద అంబర్ పేట ).

## అభివృద్ధి కార్యక్రమాలపై నేడు రివ్యూ సమావేశం



**దశ, పెద్ద అంబర్పేట:** జిహెచ్ఎంసి నాగోల్ సర్కిల్ పరిధిలోని 51, 52 డివిజన్లో ప్రజల ఎదుర్కొన్న సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ఈనెల 27వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి వివరించారు. 51, 52 డివిజన్లోపరిధిలోని తట్టి అన్నారం ఇందు అరణ్య , కుంట్లూర్ మీదుగా భూదాన్ కాలనీలో పారుతున్న మురుగు సమస్యను పరిశీలించి అనంతరం పెద్ద అంబర్పేట, పసుమముల లో సమస్యలను చర్చించనున్నారు. అనంతరం లక్ష్మారెడ్డి పాలెం లో గల ఎస్ఎన్ఆర్ కళ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తో పాటు జోనల్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హాజరవుతారని అన్నారు. ఈ సమావేశానికి సంబంధిత అధికారులతో పాటు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి తో పాటు జోనల్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ హాజరవుతారని అన్నారు . ఆయా డివిజన్లోని కాలనీలలో గల సంక్షేమ సంఘం సభ్యులతో పాటు పార్టీ అనుబంధ సంఘాలు ఈ సమావేశానికి హాజరై తమ తమ సమస్యలను వినతిపత్రం రూపంలో అందించవచ్చని అన్నారు. పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోయే ప్రణాళికలను సిద్ధం చేసే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## అభివృద్ధి శూన్యం..

**మొదటి పేజీ తరువాయి**

: ₹2.50 కోట్లతో మేము శంకుస్థాపన చేసి 2సంవత్సరాలు అవుతోంది... యువతకు ఉపయోగపడే ఈ పని ఎక్కడ?
ఇబ్రహీంపట్నం బైపాస్ రోడ్డు : ₹3.50 కోట్లు. మా హయాంలో పనులు ప్రారంభించాం. మీరు వచ్చి ఈ పనులను ఆపారు , మళ్ళీ ఎప్పుడూ మొదలుపెడతారు? అని ప్రశ్నించారు.

**శిలాఫలకాలు 30–40... కొత్త మంజూర్లు శూన్యం!**

నియోజకవర్గానికి వచ్చినప్పుడల్లా 30 నుంచి 40 శిలాఫలకాలు వేస్తున్నారు. కానీ కొత్తగా మంజూరు చేయించిన ఒక్క రూపాయి పని కూడా లేదు! ఇవన్నీ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరైన పనులే! శేరిగూడ బ్రిడ్జ్ విషయంలో కూడా మోసం శేరిగూడలోని శ్రీ ఇందు కాలేజ్ వద్ద బ్రిడ్జ్ మేమే మంజూరు చేయించి ఒక వైపు రోడ్డు పనులు పూర్తి చేయించాం. ఇప్పుడు మీరే ప్రారంభించి మీ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటు! అన్నారు. రెండో వైపు రోడ్డు ఎప్పుడూ వేస్తారు? నియోజకవర్గానికి కొత్తగా మంజూరు చేసిన పనులు ఏవి? నిధులు ఎక్కడ? ప్రొసీడింగ్స్ ఉన్నాయా? ప్రజలకు లెక్క చెప్పే బాధ్యత ఎమ్మెల్యేకి లేదా? శిలాఫలకాలు కాదు...నిజమైన అభివృద్ధి కావాలి! అని అన్నారు.



బాచారం దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ కళ్లెం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో...




నారాయణ ఒలింపియాడ్ స్కూల్, హస్తినాపురం దేశభక్తి ఉత్సాహంతో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమం లో నారాయణ విద్య సంస్థల జి ఎం గోపాల్ రెడ్డి , ఏ జి ఎం హేమెంబెర్ , ఆర్ ఐ రవిప్రసాద్ , పాఠశాల ప్రిన్సిపాల్ జి వి ఎల్ లక్ష్మి శారద , మరియు ప్రిన్సిపాల్ అనీల్ , ఏవో రాజేష్ మరియు కరుణాకర్ , ఏ డి శ్రీదేవి , ఈ చామ్స్ వైస్ ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపాల్ శిల్ప మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.-(దశ, హస్తినాపురం).

## ...మహిళలకు 33%

**మొదటి పేజీ తరువాయి**

కోటాలో కూడా మహిళా జర్నలిస్టులకు ఫస్ట్ ప్రియారిటీ ఇవ్వాలని స్పష్టం చేసింది. 2.5 లక్షల కంటే ఎక్కువ సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు,1.50 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న మండలాల్లో అదనంగా ఒక అక్రిడిటేషన్ కార్డు కేటాయించనున్నారు. 2.5 లక్షల సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో రాష్ట్ర స్థాయిలో ఒక్కో అదనపు అక్రిడిటేషన్ కార్డును సర్కార్ మంజూరు చేసింది. అదేవిధంగా 75 వేల నుంచి 2.5 లక్షల లోపు సర్క్యులేషన్ ఉన్న పత్రికలకు స్పోర్ట్స్, కల్చర్, ఫిలిం విభాగాల్లో ఏదో ఒకదానిలో రాష్ట్ర స్థాయిలో ఒక అదనపు కార్డును ఇవ్వనున్నారు. అలాగే ఉర్దూ బిగ్ న్యూస్ పేపర్ అనే పదాన్ని ఉర్దూ డైలీ న్యూస్ పేపర్ గా మార్చింది. రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీలో హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధితో పాటు పెద్ద దినపత్రికల నుంచి ఒక డెస్క్ జర్నలిస్ట్ ప్రతినిధిని కొత్తగా ఇద్దరు సభ్యులకు చోటు కల్పించనున్నారు. ఇకపై అక్రిడిటేషన్ నిబంధనల్లో ఎక్కడ 'మీడియా కార్డు' అని ఉన్నా దానిని 'అక్రిడిటేషన్ కార్డు'గానే పరిగణించాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ సవరణలపై జర్నలిస్టు సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.





మిర్యాలగూడ బంగరుగడ్డ లో గల మాడిసన్ పబ్లిక్ స్కూల్ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభలకు బహుమతులు అందించారు.
-(దశ, మిర్యాలగూడ)



గణతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద అంబర్పేట జిహెచ్ఎంసి సర్కిల్ - 11 కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు
-(దశ, పెద్ద అంబర్పేట)

Printed, Published and Owned by B.KALPANA and Printed at Kalpana Publications , Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505, and Published at Flat No.101,Sri Heights Apartment,Shilpi Colony,Pasumamula Road,Pedda Amberpet,Rangareddy,Telangana-501505. Editor: B.KALPANA. PRGI.No.TGTEL/25/A4195. Cell 9848288850, namasteshekar@gmail.com